క్లుప్తంగా

అబ్దుల్‌కలాంకు ఘననివాళి



ఖలీల్‌వాడి: తెలంగాణ ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ పిలుపు మేరకు నిజామాబాద్ అర్బన్ ఏజెంట్స్ అండ్ బాయ్స్ ఆధర్వంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతిని నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ అధ్యక్షుడు వనమాల సత్యం, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ, నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడు రణం రవీందర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నిజామాబాద్ అర్బన్ ప్రోగ్రాం ఆర్గనైజేషన్ సెక్రటరీ దూస రవికుమార్, సీనియర్ ఏజెంట్ తుకారాం తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన బీసీ నాయకులు



సుభాష్‌నగర్: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘాల రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, విద్యార్థులు, అనుబంధ సంస్థల నాయకులు తరలివెళ్లారు. అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో మున్నూరుకాపు సంఘంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి రేవంత్, జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, అరిగెల యోగేశ్వర్, సాయాగౌడ్, డి భాస్కర్, స్వప్న, లక్ష్మీనారాయణ, నవాతే ప్రతాప్, వీర్‌కుమార్, సుజిత్ సింగ్ ఠాకూర్, బాలకృష్ణ, పుప్పాల రవి తదితరులు హైదరాబాద్‌వెళ్లినవారిలో ఉన్నారు.


వైశ్య వ్యాపారులకు చేయూతే లక్ష్యం

- వీబీఎన్ ఫౌండర్ ఇమ్మడి శివకుమార్



నిజామాబాద్ సిటీ : వైశ్యుల వ్యాపార వృద్ధి కోసం ఏర్పాటు చేసిన వీబీఎన్(వైశ్య బిజినెస్ నెట్‌వర్క్) ను వైశ్య వ్యాపారులు వినియోగించుకుని స్థిరపడాలని వీబీఎన్ ఫౌండర్ ఇమ్మడి శివకుమార్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో వీబీఎన్ నిజామాబాద్ చాప్టర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఏదైన ఒక బిజినెస్ ఏర్పాటు చేసుకుని దానిని మార్కెటింగ్ చేసుకునే అవకాశం లేని వారికి వీబీఎన్ చక్కని వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌కు పరిమితమైన వీబీఎన్‌ను జిల్లాల వారీగా విస్తరించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం నాలుగు జిల్లాలో వీబీఎన్ చాపర్లు ఏర్పాటు చేస్తున్నామని ఇందులో భాగంగా మొదటిది నిజామాబాద్‌లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిజామాబాద్ వీబీఎన్ అధ్యక్షుడిగా రాఘవేంద్ర పెద్ది, కార్యదర్శిగా సాయిరోహిత్ మూడా, కోశాధికారిగా యశ్వంత్ దీకొండను నియమించినట్లు శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో వీబీఎస్ చైర్మన్ రాజేశ్ దొంకేశ్వర్, కార్యదర్శి సీఏ చంద్రశేఖరవేముల, కోశాధికారి శ్రీనివాస్‌కల్లూరి, సభ్యులు ప్రవీణ్, ఫణి భూషణ్, వికాస్ కై లాస్, కొండా శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్వాసమీద ధ్యాసనే ధ్యానం



బాల్కొండ: శ్వాసమీద ధ్యాసనే ధ్యానమని అంకాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీధరానంద స్వామి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ధ్యాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీధరానందస్వామి మాట్లాడుతూ.. ధ్యానమనేది ఇప్పటి ది కాదని, పూర్వం నుంచే ఉందన్నారు. శాఖా హారం తింటూ ధ్యానం చేస్తేనే ప్రయోజనమన్నా రు. ధ్యానం సర్వరోగా నివారిణి అని అన్నారు. సాధన చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదన్నారు. ఈ సందర్భంగా శ్రీధరానందతోపాటు స్థానిక పండితుడు హరాచారి నారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు భూపతిరాజు, రాజేందర్, పెంటు రాజేశ్వర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసరప్రాంతాల్లో ఊరేగిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



నగరంలోని శివాజీనగర్ చౌరస్తాలో..



డిచ్‌పల్లి మండలం సుద్దపల్లిలో..

కొలువుదీరిన జగజ్జనని

- భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

నిజామాబాద్ సిటీ/డిచ్‌పల్లి: దేవి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో మొదటిరోజు కలశస్థాపన చేసి అమ్మవారి ప్రతిమలను ప్రతిష్ఠించారు. మహిళలు మంగళహారతులతో అమ్మవారిని స్వాగతించారు. మొదటిరోజు బాల త్రిపుర సుందరిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. నగరంలోని కిసాన్‌గంజ్ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో 51వ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు పసుపు కొమ్ములతో అలంకరించారు. తొమ్మిదిరోజులపాటు రోజుకోవిధంగా ప్రత్యేక అలంకరణ చేయనున్నట్లు అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి పాల్తి రవికుమార్‌గుప్తా తెలిపారు. డిచ్‌పల్లి, సిరికొండ మండలాల్లోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో అమ్మవారు కొలువుదీరి భక్తుల పూజలందుకుంటున్నారు.



కోటగల్లి మార్కండేయ మందిరంలో హారతి ఇస్తున్న భక్తులు

ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను నిలదీయండి

- న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

డిచ్‌పల్లి: ప్రజా, రైతు వ్యతిరేక ప్రభుత్వాలను ప్రజలు నిలదీయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు ఉద్యమాలు వస్తున్నాయన్నారు. ఎన్నికల్లో మరోసారి మోసం చేసేందుకు అనేక కుట్రలతో వస్తున్నారని, వారిని ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగి ప్రవళికది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, న్యూడెమోక్రసీ రూరల్ కార్యదర్శి జేపీ గంగాధర్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, నాయకులు టీ.కృష్ణాగౌడ్, అగ్గు ఎర్రన్న, బండమీద నర్సయ్య, చిన్నయ్య, బి దేవస్వామి, ఎం భారతి, వి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

భారత జాగృతి కన్వీనర్ల నియామకం

ఇందల్వాయి/మోపాల్: భారత జాగృతి డిచ్‌పల్లి, ఇందల్వాయి, మోపాల్, జక్రాన్‌పల్లి, ధర్పల్లి, సిరికొండ, మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాల కన్వీనర్లను జిల్లా అధ్యక్షుడు అవంతికుమార్ నియమించారు. ఇందల్వాయిలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నియామకపత్రాలు అందజేశారు. డిచ్‌పల్లి మండల కన్వీనర్‌గా బెడద భాస్కర్, ఇందల్వాయికి లావూడ్యా మహిపాల్, జక్రాన్‌పల్లికి ఆకుల శ్రీకాంత్, ధర్పల్లికి బేల్దారి ధర్మేశ్, సిరికొండకు సంగెం జయానంద్, రూరల్‌కి సంతోష్‌నాయక్ నియమితులయ్యారు. జాగృతి సేవలను విస్తృతం చేస్తూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి జాగృతి కార్యకర్తలు కృషి చేయాలని అవంతికుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు గంగాధర్ గౌడ్, మల్లెల గంగాధర్, రాము, గంగాదాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.



నియామకపత్రాలు అందజేస్తున్న అవంతికుమార్

బీఆర్ఎస్ సంబురాలు



జక్రాన్‌పల్లిలో పటాకులు కాలుస్తున్న ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, బీఆర్ఎస్‌నాయకులు



సిరికొండలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: మేనిఫెస్టో విడుదల, బిగాల గణేశ్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్‌కు బీ ఫామ్‌లు అందజేయడాన్ని హర్షిస్తూ ఆ పార్టీ నాయకులు ఆదివారం సంబురాలు చేసుకున్నారు. పటాలకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. జక్రాన్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, జెడ్పీటీసీ పాట్కూరి తనుజారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, కుంచాల రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. డిచ్‌పల్లిలోని తెలంగాన తల్లి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి జై తెలంగాణ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు మోహన్‌రెడ్డి, గణేశ్, నడిపన్న, ఎంపీటీసీ దండుగుల సాయిలు, సీనియర్ నాయకులు శక్కరికొండ కృష్ణ, ఒడ్డెం నర్సయ్య, అమీర్, అంబర్‌సింగ్, విశ్వప్రకాశ్, సాయినాథ్, గిరీషకుమార్, బల్‌రాం, అంజయ్య, రాజు, గిరి, గంగాధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. రూరల్ నియోజకవర్గంలో బాజిరెడ్డి గోవర్ధన్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ మోపాల్ మండల అధ్యక్షుడు మొచ్చ శ్రీనివాస్ అన్నారు. నాయకులు, సర్పంచులు కన్నీరాం, ముత్యంరెడ్డి, క్యాతం రవి, ఉమాపతిరావు, పరుశరాం, సుమన్, జగన్, శ్రీనివాస్, కెంపు భూమయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు. ధర్పల్లిలో నిర్వహించిన సంబురాల్లో ఎంపీపీ నల్ల సారిక , వైస్ ఎంపీపీ నవీన్‌రెడ్డి, నాయకులు హనుమంత్ రెడ్డి, మహిపాల్, రాజ్‌పాల్‌రెడ్డి, కిషోర్, సిరికొండలో జెడ్పీటీసీ మాన్‌సింగ్, వైస్ ఎంపీపీ రాజన్న, సర్పంచులు రాజారెడ్డి, ఎంపీటీసీలు గోవర్ధన్, సతీష్, సత్యానంద్, సురేందర్, సంతోష్ రెడ్డి, నర్సారెడ్డి, అన్సర్, సాయన్న తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌కు బీ ఫామ్ అందజేయడాన్ని హర్షిస్తూ నాయకులు ఆదివారం క్యాంపు కార్యాలయం ఆవరణలో సంబరాలు నిర్వహించారు. పటాకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. నగర మేయర్ దండు నీతూకిరణ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, బడుగు, బలహీనవర్గాలకు మేలు చేకూర్చేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నాయకులు సూదం రవిచందర్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



మోపాల్‌లో..



నిజామాబాద్ నగరంలో..



ధర్పల్లిలో..



మల్లారం గ్రామంలో..



డిచ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

బాజిరెడ్డికి నుడా చైర్మన్ శుభాకాంక్షలు



డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అభ్యర్థిగా బీఆర్ఎస్ బీ ఫామ్ అందుకున్న బాజిరెడ్డి గోవర్ధన్‌కు నుడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఇద్దరిపై కేసు నమోదు

మోపాల్: దూషించిన కేసులో మండలంలోని అమ్రాబాద్‌పరిధిలోని వెంకట్రాంనగర్ తండాకు చెందిన నంద్యా, కిషోర్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై దయాళ్‌సింగ్ ఆదివారం తెలిపారు. బదావత్ రంజిత్ భార్య తన తల్లిగారింటికి వెంకట్రామ్‌నగర్ తండాకు వెళ్లింది. రంజిత్ వారింటికి వెళ్తుండగా వెనుకనుంచి నంద్యా, కిషోర్ వచ్చి అనవసరంగా బూతులు తిడుతూ, కర్రలతో దాడికి పాల్పడ్డారు. గాయాలు కావడంతో ప్రభుత్వ ఆస్పత్రిలో రంజిత్ చికిత్స తీసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఏఎస్సై తెలిపారు.

నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) గ్రామానికిచెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుత్ప ప్రసాద్‌కు వరంగల్‌లో ఆదివారం ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ లెవల్ ఎక్సలెన్స్ అవార్డును జిల్లా జడ్జి వై సత్యేంద్ర ప్రదానం చేశారు. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. గత నెలలో గుత్ప ప్రసాద్ అవార్డుకు ఎంపికైనట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో నిర్వాహకులు బెనిశెట్టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ పర్యటనను విజయవంతం చేయాలి

ఖలీల్‌వాడి: ఈనెల 20న జిల్లాలో నిర్వహించనున్న రాహుల్ పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకుడు భక్తవత్సలం(ఢిల్లీ) కోరారు. నగరంలోని ఆయన నివాసంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలోని అన్నివర్గాల చూపు రాహుల్‌గాంధీ వైపు ఉందన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విరక్తితో ఉన్నారని పేర్కొన్నారు.

ఘనంగా యువజనుల ఆదివారం



డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్‌లో గల సీఎస్ఐ వెస్లీ చర్చిలో యువజనుల ఆదివారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘకాపరి రెవరెండ్ పాస్టర్ దినకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సందేశం వినిపించారు. యువత దేవుని ఆత్మతో నింపబడాలని, భయభక్తులు కలిగి ఉండాలని, తోటివారికి శాంతి, ప్రేమలను పంచాలని పాస్టర్ సూచించారు. ఆధునిక పోకడలకు గురికాకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని బోధించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు దేవరాజ్, పద్మారావు, ప్రభాకర్, సంజీవ్, ఇందిర, విజయ, కృప, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోల్లో రైతుల సమస్యలు చేర్చాలి

- ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్

ఖలీల్‌వాడి: రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోల్లో రైతాంగ సమస్యలను చేర్చాలని ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలో ఆదివారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శోభన్ మాట్లాడుతూ.. పసుపు, ఎర్రజొన్న రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. బోధన్, సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు ఎన్ఎస్ఎఫ్ ఇచ్చిన భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి, ధరణి లోపాలన్నింటిని సవరించాలన్నారు. సన్న, చిన్నకారు రైతుల రుణాలను మొత్తం మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని, పోడు భూములు సాగు చేస్తున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంగాధరప్ప, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి సిర్ప లింగం, రైతు సంఘం జిల్లా నాయకులు భీమన్న, లక్ష్మణ్, కేసరి పద్మ, సుశీల, ఆరిఫ్, ఉస్మాన్‌ఖాన్, లక్ష్మి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

జక్రాన్‌పల్లి: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పిలుపునిచ్చారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో పార్టీ ముఖ్యనాయకులతో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బాజిరెడ్డి గోవర్ధన్‌కు టికెట్‌కేటాయించడంతోపాటు బీఫామ్ అందజేశారని తెలిపారు. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ కుంచాల విమలరాజు, జెడ్పీటీసీ పాట్కూరి తనుజారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్

మహిళలపై దాడులను అరికట్టాలి

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి



మాట్లాడుతున్న ఎన్ఎఫ్ఐఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి

ఖలీల్‌వాడి: రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ మహిళల హక్కుల్ని హరించి, ప్రజలపై దాడులు కొనసాగించడాన్ని ప్రజాస్వామిక శక్తులు తిప్పి కొట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంద స్వరూపారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. దేశంలో ఇండియా కూటమిని గెలిపించుకోవడం ద్వారా ఫాసిజాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సామాజిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భారత జాతీయ మహిళా సమాఖ్య మహిళలని కూడగట్టి మహిళా విముక్తి పోరాటంలో భాగస్వాములను చేస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు పెట్టి 33 శాతం మహిళా బిల్లు పెట్టినప్పటికీ, తక్షణమే అమలు చేయడం సాధ్యం కాదని ఓబీసీ రిజర్వేషన్లు పెట్టకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, హమాస్ మిల్లిటెంట్ల ఏరివేత పేరుతో గాజాపై ఇజ్రాయిల్ ముప్పేట దాడికి దిగడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఎదుట ప్లకార్డులను ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా మహిళా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా సౌజన్య, ఉపాధ్యక్షులుగా జయమ్మ, ధర్మవరం హారతి, కార్యదర్శిగా మంద స్వరూపారాణి, సహాయ కార్యదర్శులుగా భాగ్యలక్ష్మి, వై శిల్ప, హైమదీ, అంజలి కోశాధికారిగా కవితతోపాటు 15 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, నాయకులు రాజన్న, ఓమయ్య, రఘురాం, పవిత్ర, శిరీష పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,600	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	55,888	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	80	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: మ్యాడ్-2023-(తెలుగు)- 1.30, 7.30 : తంతిరాం చాప్టర్-2-10.25
- స్క్రీన్-2: చిన్న(తెలుగు)-10.40, నగిలేటీకథ(తెలుగు)-10.30, మధురపూడి గ్రామం(తెలుగు)-4.30, స్కంద(తెలుగు)-7.30, రాక్షసకావ్యం(తెలుగు)-10.30
- స్క్రీన్-3: చిన్నా(తెలుగు)-1.30,4.30,7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: రాక్షసకావ్యం(తెలుగు)-1.05, మ్యాడ్(తెలుగు)-4.00, జవాన్(హిందీ)- 6.50, స్కంద(తెలుగు)-10.15
- స్క్రీన్-2: పే పెట్రోల్(ఇంగ్లీష్)-1.20, స్కంద(తెలుగు)- 3.35, గాడ్(తెలుగు)-7.05, మ్యాడ్(తెలుగు)-10.00
- స్క్రీన్-3: నీతునే నేను (తెలుగు)-12.00, మధురపూడి గ్రామం(తెలుగు)-2.45, పే పెట్రోల్(ఇంగ్లీష్)-5.05,7.20, నగిలేటి కథ(తెలుగు)-9.35
- స్క్రీన్-4: తంతిరాం(తెలుగు)-2.20, చిన్నా(తెలుగు)-4.40, ది క్వారిస్ట్(ఇంగ్లీష్)-7.40, మిషిన్ రాణిగంజ్(హిందీ)-10.15

దేవి: మ్యాడ్ (తెలుగు)-11.15,2.15, రూల్స్ రంజన్(తెలుగు)-6.00,9.15
నటరాజ్: నీతోనే నేను (తెలుగు)
లలితామహల్: యూనివర్సిటీ(తెలుగు)
విజయ్: స్కంద (తెలుగు)